డివిజన్ల సరిహద్దులివే..

● కొత్తగా 10 డివిజన్‌లు



ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం

బంజారాహిల్స్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): వార్డుల సంఖ్య పెంచుతూ జీహెచ్‌ఎంసీ కొత్త ముసాయిదాను విడుదల చేసింది. వార్డులు వాటి సరిహద్దులను ప్రకటించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆరు, ఖైరతాబాద్‌లో రెండు, సనత్ నగర్‌లో రెండు కొత్త డివిజన్‌లు ఏర్పాటు అయ్యాయి. డివిజన్‌ల స్వరూపం ఇలా ఉంది.

ఎర్రగడ్డ

మెజిస్టిక్ గార్డెన్ నుంచి మొదలై మెట్రో పిల్లర్ నం ఎ932 దక్షిణం కుడి వైపు నుంచి ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ నుంచి గోకుల్ థియేటర్ సులబ్ కాంప్లెక్స్, పీజేఆర్ విగ్రహం వద్ద మానసిక ఆసుపత్రి మీదుగా ఏజీ కాలనీకి వెళ్లి ఇస్మాయిల్ మజీద్, వీఎల్ఎన్ టావర్స్, సాయికృపా రెసిడెన్సీ, రాయల్ ఫంక్షన్‌హాల్, డాన్ బాస్కో స్కూల్, సీతారామయ్య టవర్స్ పోచమ్మ దేవాలయం మీదుగా వాసవీ బృందావన్ అపార్ట్‌మెంట్, భరత్‌నగర్ రైల్వే స్టేషన్, కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ మీదుగా మెజిస్టిక్ గార్డెన్స్ వద్దకు వచ్చి ఆగిపోతుంది.

వెంగళ్‌రావునగర్

మెట్రో పిల్లర్ 1499 నుంచి మొదలై యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం పడమర దిశగా యూసుఫ్‌గూడ్ మెయిన్‌రోడ్డు చెక్‌పోస్టు, రేణుక ఎల్లమ్మ దేవాలయం, పశ్చిమ దిశగా రహ్మత్‌నగర్ మెయిన్‌రోడ్డు మీదుగా పీజేఆర్ విగ్రహం, రహమత్‌నగర్ లైబ్రరీ , ట్రాన్స్‌కో కార్యాలయం కాంపౌండ్ వాల్, ఏజీ క్వార్టర్స్ నార్త్ సైట్ బౌండరీ, ఇస్మాయిల్ హుస్సేన్ మసీదు వద్ద ముగుస్తుంది.

రహమత్‌నగర్

బిలాల్ మసీదు నుంచి మొదలై పోలీసు లైన్స్ నుంచి పశ్చిమ దిశగా ట్రాన్స్ కార్యాలయం నుంచి పీజేఆర్ దేవాలయం, బస్తీ దవాఖాన, కార్మికనగర్ ఆటో స్టాండ్, శ్రీరాంనగర్ జంక్షన్, రాజీవ్‌నగర్ బౌండరీ వద్ద ముగుస్తుంది

బోరబండ

ప్లాట్ నంబర్ 8-4-371/ బీ/11 నుంచి మొదలై ఎబీఆర్ ఎన్‌క్లేవ్, సబ్ స్టేషన్, రామాలయం, ఎస్‌పీ రాయుడు హిల్స్, బోరబండ సైట్-3 సమాధి, ఎన్ఆర్ఆర్ పురం గేట్, పిలి దర్గా, వద్ద ముగుస్తుంది.

షేక్‌పేట

ప్లాట్ నంబరు 775ఎ వద్ద మొదలై హకీంపేట ముస్లిం సమాధి, ఐఏఎస్ కాలనీ బౌండరి, టోలిచౌకి జంక్షన్, సూర్యనగర్, నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ముగుస్తుంది

యూసుఫ్‌గూడ...

మధురానగర్ మెట్రో స్టేషన్ పడమర ప్రాంతం నుంచి పడాల రామిరెడ్డి లా కాలేజీ రోడ్డు మీదుగా జయప్రకాశ్‌నగర్, ఎన్‌టీఆర్ విగ్రహం, శ్రీనగర్‌కాలనీ ఇండియన్ పెట్రోల్ బంక్, కృష్ణానగర్ మెయిన్ రోడ్డు, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు, భారత్ పెట్రోలియం మీదుగా మధురానగర్ మెట్రో స్టేషన్ వద్ద ముగుస్తుంది. కృష్ణకాంత్ పార్క్, జేజే హాస్పిటల్, కళ్యాణ్‌నగర్ సిగ్నల్, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ముగస్తుంది

ఖైరతాబాద్ నియోజకవర్గం పాతవి

జూబ్లీహిల్స్

కేబీఆర్ పార్కు జంక్షన్‌లో మొదలై రోడ్డు నంబరు 45 భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ బౌండరి, ఎంపీహెచ్ఆర్‌డీ ఉత్తర మూల. విజ్ఞాన్ మిల్స్ రోడ్డు కమలాపురి కాలనీ పార్క్ వద్ద ముగుస్తుంది.

బంజారాహిల్స్

పంజాగుట్ట జంక్షన్ నుంచి మొదలై నాగార్జున సర్కిల్, బంజారాహిల్స్ రోడ్డునంబరు 1 నుంచి 10 మీదుగా సిటీ సెంట్రల్ మాల్ వద్ద ముగుస్తుంది

వెంకటేశ్వరనగర్‌కాలనీ డివిజన్

సిటీ సెంటర్ మాల్ వద్ద మొదలై హెరిటేజ్ నాలా బీఆర్ ఎస్ భవన్, జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 2 దక్షిణ ప్రాంతం. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 2 దక్షిణ ప్రాంతం, శ్రీనికేతన్ పార్కు వద్ద ముగుస్తుంది

సోమాజిగూడ...

ఎంఎస్ మక్తా కాలనీ పీపుల్స్ ప్లాజా, సోమాజిగూడ మెయిన్ రోడ్డు, పంజాగుట్ట జంక్షన్, పీఎస్‌జె రెస్టారెంట్, అమీర్‌పేట జంక్షన్, గ్రీన్‌ల్యాండ్స్ వద్ద ముగుస్తుంది.

ఖైరతాబాద్...

సెయిలింగ్ క్లబ్ వద్ద మొదలై లిబర్టీ క్రాస్ రోడ్డు, బషీర్‌బాగ్ బాబుఖాన్ ఎస్టేట్స్, ఎల్‌బీ స్టేడియం ట్రాఫిక్ కంట్రోల్ రూం, చింతల్‌బస్తీ, ఖైరతాబాద్ చౌరస్తా, ఎంఎస్ మక్తా వద్ద ముగుస్తుంది.

జూబ్లీహిల్స్ కొత్త డివిజన్‌లు..

మధురానగర్

ఈఎస్ఐ విజయలక్ష్మీ దేవాలయం ఉంచి మొదలై ఈఎస్ఐ మెట్రో బందనీ ఆర్కేడ్ భవనం, మెట్రో పిల్లర్ నంబరు 1036, మల్లారెడ్డి హైట్స్ నుంచి మధురానగర్ మెట్రో స్టేషన్, యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలో ఉన్న కెకె టవర్స్ మీదుగా కృష్ణకాంత్ పార్క్ చౌరస్తా, అటు నుంచి ఏజీ కాలనీ మెయిన్ రోడ్డు, సిద్ధార్థ నగర్, కళ్యాణ్‌నగర్, ఆయుర్వేదిక్ ఆసుపత్రి వద్ద ముగుస్తుంది

శ్రీనగర్‌కాలనీ

సంజీవరెడ్డినగర్ బస్టాప్ నుంచి మొదలై సారథి స్టూడియోస్ మీదుగా కుడి వైపు భవనాలు కలుపుకొంటూ పంజాగుట్ట మెట్రో పిల్లర్ నంబరు 1087 నుంచి పంజాగుట్ట చౌరస్తాలో నుంచి ఎడమ వైపు భవనాలు కలుపుతూ సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీనికేతన్‌కాలనీ పార్క్, నవోదయ కాలనీ రోడ్డు మీదుగా జయప్రకాశ్‌నగర్, ఎల్లారెడ్డిగూడ, అంబేడ్కర్‌నగర్‌ను కలుపుకొంటూ తిరిగి ఎస్ఆర్ బస్టాప్ వద్ద ముగుస్తుంది.

కృష్ణానగర్...

కృష్ణానగర్ టటీ జంక్షన్ మెట్రో పిల్లర్ 1551 వద్ద మొదలై రోడ్డు నంబరు 2 జూబ్లీహిల్స్, మెట్రో పిల్లర్ సి 1574, వెంకటగిరి వాటర్ వర్క్స్ ఆఫీసు, కెనరాబ్యాంకు, పోలీసు లైన్స్ తాహేర్ విల్ల, కార్మికనగర్ బస్టాప్ వద్ద ముగుస్తుంది.

ఓయూకాలనీ

దుర్గారోడ్, వినోబాకాకతీయ నగగదర్‌రోడ్డు జంక్షన్, వైటర్ లోటస్ బౌండరీ, వెస్టన్ ప్లాజా, వినోభాకాకతీయ రోడ్డు, డైమండ్ మిల్స్‌కాలనీ, జైహింద్‌నగర్, ఓయు కాలనీ, డ్రీమ్ వ్యాలీ, నారాయణ కాలేజీ వద్ద ముగుస్తుంది.

కార్మికనగర్

కార్మికనగర్ బస్టాప్ నుంచి ప్రారంభమై ఆటో స్టాండ్ నుంచి హబీబ్ ఫాతిమానగర్ రోడ్డు వెంట ఎంబీఆర్ ఎన్‌క్లేవ్, శ్రీరాంనగర్‌నగర్ జంక్షన్, రాజీవ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్చ్ వద్ద ముగుస్తుంది.

రాజీవ్‌నగర్...

రాజీవ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్చ్ నుంచి మొదలై శాలెం ఎంబీ చర్చి, శ్రీరాంనగర్ మెయిన్ రోడ్డు దాటి బస్టాండ్, వై జంక్షన్ తుల్జా భవానీ ఆలయం, బోరబండ మెయిన్‌రోడ్డు మీదుగా వెంకట పద్మావతి జూనియర్ కాలేజీ , అల్లాపూర్ రోడ్డు మీదుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి పోలీసుస్టేషన్ దారిలో ముగుస్తుంది.

ఖైరతాబాద్, నియోజకవర్గంలో కొత్త డివిజన్‌లు ..

ఎర్రమంజిల్

బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1 నుంచి మొదలై పంజాగుట్ట జంక్షన్, సోమాజిగూడ జంక్షన్, పార్క్ హోటల్, బేగంపేట మెట్రో స్టేషన్, ఎంఎస్ మక్తా వరకు సాగుతుంది.

ఫిలింనగర్

జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 45లో మొదలై రోడ్డు నంబరు 92, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 బార్డర్, హుడా హైట్స్, న్యాయ విహార్, ప్రశాసన్‌నగర్, బీఆర్ అంబేడ్కర్ నగర్ ఓపెన్ యూనివర్సిటీ, రోడ్డు నంబరు 45 కేబీఆర్ పార్క్ చౌరస్తా వద్ద ముగుస్తుంది

కొత్తగా రెండు ఏర్పాటు

● మూడు ముక్కలుగా అమీర్‌పేట డివిజన్

● నూతనంగా ఎస్ఆర్‌నగర్, బీకేగూడ డివిజన్‌లు


అమీర్‌పేట వార్డు కార్యాలయం

అమీర్‌పేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్ ముక్కలుగా విడిపోయింది. అమీర్‌పేటతో పాటు నూతనంగా ఎస్ఆర్‌నగర్, బీకేగూడ డివిజన్‌లుగా ఏర్పాటు చేశారు.

అమీర్‌పేట డివిజన్‌లో ఉన్న మెథడిస్టు కాలనీ, ఉమానగర్, కుందన్ బాగ్ లను విడదీశారు. 201 డివిజన్‌గా అమీర్‌పేట, 202 డివిజన్ గా ఎస్ఆర్‌నగర్, 203 డివిజన్ గా బీకేగూడలను ఏర్పాటు చేశారు. అమీర్‌పేట డివిజన్ సరిహద్దులు ఇవే..

తూర్పు.. ఇంటి నంబర్ 7-2-/ఎ/28 నీమ్‌కార్ నగర్, నుంచి రైల్వేట్రాక్, బేగంపేట రైల్వే స్టేషన్ మెట్రో పిల్లర్ నంబర్ సీ 1398 వైఎంసీఏ జంక్షన్, దక్షిణం.. గ్రీన్ లాండ్స్ జంక్షన్, పడమర ఉన్న గ్రీన్ పార్క్ హోటల్, కనకదుర్గా టెంపుల్, పడమర కనకదుర్గా దేవి టెంపుల్, బల్కంపేట రోడ్ నుండి సాయిబాబా టెంపుల్, జంక్షన్ మొదలుకుని బల్కంపేట ఎల్లమ్మ ఆలయం పరమేశ్వర స్వర్గధామం వరకు, ఉత్తరం.. బల్కంపేట పరమేశ్వరం స్వర్గ ధామం నుంచి 7-2-1/ఎ/28 నీమ్‌కార్ నగర్ రేల్వే ట్రాక్ వరకు. కనకదుర్గా దేవి టెంపుల్ సోనాబాయ్ టెంపుల్, కనకదుర్గా టెంపుల్ నుంచి రహ్మత్ కాంప్లెక్స్, అమీర్‌పేట జంక్షన్, రహమత్ నగర్ కాంప్లెక్స్ అమీర్‌పేట జంక్షన్ బాంబే నేషనల్ హైవే వరకు..

202 ఎస్ఆర్‌నగర్ డివిజన్

ఎస్ఆర్‌నగర్ డివిజన్ .. ఉమేష్ చంద్ర విగ్రహం, నేషనల్ హైవే 65 నుండి ఈఎస్ఐ ఆసుపత్రి, ఉత్తరం ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి నుంచి హిందూ శ్మశాన వాటిక, ఈఎస్ఐ క్వాటర్స్ దీని పైన ఉన్న ఎంఐజీ 174/బి ఉత్తరం ఉన్న డోర్ నంబర్ 7-1-282/సీ/72-ఎస్, మొదలుకుని 7-1-282/సీ/1/1 బల్కంపేట రోడ్డు వరకు..

203 బీకేగూడ డివిజన్

తూర్పున ఉన్న పత్తేనగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పక్కనే ఉన్న ఇంటి నంబర్ 7-2-14 నుండి 19 మొదలు కుని నీమ్ కార్ నగర్ లో కొంత భాగం ఇక్కడ నుంచి ఇంటి నంబర్ 7-1-276/ఎ/6/బి/ఎ తిరిగి పడమర దిక్కులో ఉన్న బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ రోడ్ కేపీఎస్ ఫ్రెష్ కాంప్లెక్స్ దక్షిణం... బల్కంపేట రోడ్ కేపీఎస్ ఫ్రెష్ కాంప్లెక్స్ మొదలుకుని 60 ఫీట్ మెయిన్ రోడ్ పడమర ఉన్న ప్లాట్ నంబర్ 44 శ్రీరాంనగర్ కాలనీ మొదలుకుని ఇంటి నంబర్ 7-1-174/బి ఎస్ఆర్‌నగర్ చివర ప్లాట్ నంబర్ ఈఎస్ఐ క్వటర్స్ అంతర్గత రోడ్డువరకు. పడమర.. ఈఎస్ఐ క్వటర్స్ అంతర్గత రోడ్డు నుంచి మాత టెంట్ హౌజ్, స్వామి టాకీస్ రోడ్డు వరకు ఇక్కడ నుంచి (ఎస్ఆర్టీ క్వటర్స్) ఎస్ఆర్టీ 710 వరకు, ఉత్తరం ఈఎస్ఐ క్వటర్స్ ఎస్ఆర్టీ 710 మొదలుకుని సనత్‌నగర్ మెయిన్ రోడ్, పత్తేనగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ వరకు సరిహద్దులుగా నిర్ణయించారు.


దేరంగుల ప్రసన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు

ప్రసన్న సేవలు మరువలేనివి

ఎర్రగడ్డ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకురాలిగా పార్టీకి ఎనలేని సేవలు చేసిన దేరంగుల ప్రసన్న సేవలు మరువలేనివి అని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. బుధవారం ఏజీ కాలనీలోని నివాసంలో ప్రసన్న పెద్దకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ అందరి పట్ల మంచి ఆదరణ, అనుబంధాలు పెంచుకొని ఉన్నతమైన వ్యక్తిత్వంతో మెలిగారన్నారు. మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్ మాట్లాడుతూ ఎర్రగడ్డ డివిజన్‌కు బీజేపీ నుంచి కార్పొరేటర్‌గా కూడా పోటీ చేసి అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారని కొనియాడారు. కార్యక్రమంలో దేరంగుల ప్రసన్న భర్త దేరంగుల భాను ప్రసాద్, కుమారుడు సూర్యతేజ, కూతురు లక్ష్మీ లావణ్య, కుటుంబ సభ్యులు డీ వెంకటేశ్వరరావు, డీ శ్రీనివాసరావు, డీ రామచందర్, స్థానిక, వివిధ పార్టీల నాయకులు బాలా ప్రకాష్, ప్రేమ్ కుమార్, కళ్లెం శ్రీనివాసరెడ్డి, దినేష్ చౌదరి, బీజే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు వినతి

ఎర్రగడ్డ, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్.. సాయి రెసిడెన్సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ సర్దార్ విన్నవించారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. అపార్ట్‌మెంట్ వెనుక భాగంలో డ్రైనేజీ లేన్ చాలా చిన్నదిగా ఉందని, ఇది పొంగిపొర్లతో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ఈ లేన్‌ను వెడల్పునకు చర్యలు తీసుకోవాలని కోరారు. అపార్ట్‌మెంట్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం సమస్య తీవ్రంగా ఉందని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.

నాగిళ్ల టవర్స్ ప్రాంతంలో సీసీ రోడ్డు వేయండి

బేగంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రధానంగా నాగిళ్ల టవర్స్ ప్రాంతంలో రోడ్డు అధ్వానంగా ఉందని వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు తాండూరు కృష్ణమాచారి, ఆడపల్లి శ్రీనివాస్ శర్మ, కిరీటి ఆచార్య, విశాల్, యశోద, కాంచన తదితరులు తెలిపారు. బేగంపేట డివిజన్ శ్యామ్‌లాల్ బిల్డింగ్ ప్రాంతంలో జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

గ్యాస్ గోదాం పనులు నిలిపేయాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జన వాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. సనత్‌నగర్ డివిజన్ అల్లాఫుద్దీన్ కోఠిలో ఇళ్లకు అనుకొని భారత్ గ్యాస్ గోదాం నిర్మిస్తున్నారని ఇటీవల స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం ఈ ప్రాంతంలో పర్యటించి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. భవిష్యత్‌లో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రశ్నించారు. వెంటనే నిర్మాణ పనులను ఆపేయడంతో పాటు నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని జీహెచ్‌ఎంసీ కర్ణన్‌కు ఫోన్ చేసి తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కంట్రీక్లబ్ సీఎండీ రాజీవ్‌రెడ్డి

31న సంగీత వినోదం

బేగంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను " వార్ ఆఫ్ డిజేస్ " పేరిట నిర్వహిస్తున్నట్లు కంట్రీక్లబ్ సీఎండీ రాజీవ్‌రెడ్డి తెలిపారు. కంట్రీక్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలీడేస్ ఆధ్వర్యంలో ఆసియాలోనే అత్యంత భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం బేగంపేట కంట్రీక్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్‌ను రాజీవ్‌రెడ్డి, నటి, ఫోక్ డ్యాన్స్ ఐకాన్ సిమ్రాన్ అహుజా ఆవిష్కరించారు. ఈనెల 31న బేగంపేట రసూల్‌పుర పోలీస్ హాకీ గ్రౌండ్‌లో సంగీత వినోద కార్యక్రమం జరగనున్నదని తెలిపారు. ప్రముఖ తారల ప్రదర్శనలు, డిజే సెట్స్‌తో పాటు టాలీవుడ్ తారల డాన్స్ ప్రదర్శనలు ఉంటాయని రాజీవ్‌రెడ్డి న్నారు.


స్టూడెంట్స్ వీసా పేరుతో మోసం

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పంజాగుట్ట, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ వీసా పేరుతో డబ్బులు వసూలు చేసిన ఘటనలో ఇద్దరిని పోలీసులు కటకటాల వెనక్కి పంపారు. పాతబస్తీ మొఘల్ పురాకు చెందిన సయ్యద్ షానవాజ్.. స్టూడెంట్ వీసా కోసం అమీర్‌పేట్‌లో ఉన్న ఓ క్యాన్సల్టెన్సీని సంప్రదించాడు. నిర్వాహకులు సమ్రీన్ బేగం, సయ్యద్ సోహెల్‌లు వీసా ప్రాసెసింగ్ కోసం అతడి నుంచి 7.50 లక్షల రూపాయలు తీసుకున్నారు. రోజుల గడుస్తున్నా వీసా రాకపోవడంతో బాధితుడు పలుమార్లు వారిని సంప్రదించినా ఫలితం లేకపోయింది. విసిగిపోయిన అతను కొద్ది రోజుల క్రితం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

ఉత్సాహపూరితంగా కబడ్డీ పోటీలు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ 2025-26 పోటీలు ఈ నెల 12 వరకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. బుధవారం జరిగిన పోటీలలో బెంగళూరు, బాంబే తలపడ్డాయి. 15 పాయింట్‌లతో బెంగళూరు గెలిచింది. భువనేశ్వర్, గాంధీ నగర్ జట్ల మధ్య పోటీ జరగగా 2 పాయింట్‌లతో భువనేశ్వర్ విజయం సాధించింది. అమరావతి, పాట్నా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 4 పాయింట్‌లతో అమరావతి విన్నర్‌గా నిలిచింది. లక్నో, మహారాష్ట్ర మధ్య పోటీ జరగగా లక్నో విజేతగా నిలిచింది. కలకత్తా , బాంబే మధ్య మ్యాచ్‌లో బాంబే గెలిచింది. చెన్నై , గాంధీనగర్ మధ్య పోటీ జరగగా 9 పాయింట్‌లతో చెన్నై గెలుపుబావుట ఎగరవేసింది. జైపూర్, పాట్నా మధ్య మ్యాచ్ జరగగా 18 పాయింట్‌లతో జైపూర్ విన్నర్‌గా నిలిచింది. 16 కబడ్డీ టీములు పోటీలలో పాల్గొన్నాయి.


కబడ్డీ ఆడుతున్న ఆటగాళ్లు

ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలపై దృష్టి

హైదరాబాద్ సిటీ(ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు దృష్టి సారించారు. బుధవారం మాదాపూర్, రాయదుర్గం ప్రాంతాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులతో కలిసి జీహెచ్‌ఎంసీ, జలమండలి, టీజీఐఐసీ, టీజీఎస్‌పీడీసీఎల్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మాదాపూర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏసీపీ కొంతం చంద్రశేఖర్ రెడ్డిలు ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించారు.

అవయవదానంతో నలుగురి జీవితాల్లో వెలుగులు


పల్లపు ప్రశాంత్

నిమ్స్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవదానంతో నలుగురి ప్రాణాలు నిలబడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. నల్గొండ జిల్లా కాటేపల్లి చాడ ఆత్మకూర్‌కు చెందిన పల్లపు ప్రశాంత్ (27) ఈనెల 5న ద్విచక్రవాహనంపై భువనగిరికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో వాహనం జారి కింద పడటంతో పాటు ఈడ్చుకుంటూ వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రశాంత్ తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు సమాచారం అందించగా హుటాహుటిన స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న ప్రశాంత్ బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. అవయవదానంపై జీవన్‌దాన్ వైద్యులు అతని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కిడ్నీలు, లివర్, హార్ట్‌ను సేకరించి వాటితో నలుగురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు.

నర్సింగ్ ఉద్యోగుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న నర్సింగ్ ఉద్యోగులు

నిమ్స్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను నిమ్స్ యాజమాన్యం పరిష్కరించాలని నర్సింగ్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన చేశారు. బుధవారం ఉదయం 8 నుంచి 9 వరకు ఆందోళన నిర్వహించారు. నిమ్స్ ఆసుపత్రికి అవసరమైన నర్సింగ్ సిబ్బంది లేదన్నారు. 15 ఏళ్లుగా నర్సింగ్ సిబ్బంది నియామకం జరగలేదని యూనియన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. 1800 మంది నర్సింగ్ సిబ్బంది అవసరం ఉన్నా 1000 మందితోనే నెట్టుకు వస్తున్నామన్నారు. వారిలో 300 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉంటే 700 మంది కాంట్రాక్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

శస్త్ర చికిత్స విజయవంతం

హైటెక్‌సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సోమాలియాకు చెందిన ఓ వ్యక్తికి శస్త్ర చికిత్స విజయవంతం అయ్యిందని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ కవిత వాసురెడ్డి తెలిపారు. బుధవారం హైటెక్‌సిటీలోని ఆసుపత్రిలో జరిగిన విలేరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ వ్యక్తి తల నొప్పితో ఆసుపత్రిలో చేరాడని, ఎమ్ఆర్ఐలో మెదడులో ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్టు గుర్తించామన్నారు. న్యూరో సర్జన్స్, రేడియేషన్ అంకాలజీ వైద్యనిపుణుల బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు

స్టేడియం సమస్యలపై మంత్రికి లేఖ రాస్తా: కవిత

యూసుఫ్ గూడ, అమీర్‌పేట: డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్టేడియంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి క్రీడల శాఖ మంత్రికి లేఖ రాస్తానని జాగృతి జనం బాటలో భాగంగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత అన్నారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియాన్ని ఆమె బుధవారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న పిల్లలకు చెందిన తల్లిదండ్రులు, కోచ్‌లు స్టేడియంలో నెలకొన్న సమస్యలను కవిత దృష్టికి తెచ్చారు. బల్కంపేట ఎల్లమ్మను జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బుధవారం దర్శించుకున్నారు.

ఎఫ్ఐఆర్ లేకుండా అరెస్టా?

హైదరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎఫ్ఐఆర్ లేకుండా ఓ వ్యక్తిని నిర్బంధించడంతో పాటు, అతడి వాహనాన్ని కూడా ఎలా స్వాధీనం చేసుకుంటారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ వివాద పరిష్కారం పేరుతో బంజారాహిల్స్ పోలీసులు తనను నిర్బంధించడంతో పాటు వాహనం, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారని ఆర్వీ స్వామాట్ వంశీ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం.. జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ముందు పిటిషనర్ తరఫున న్యాయవాదులు ఎస్.గౌతమ్, లిఖిత్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఆమేరకు ధర్మాసనం.. పోలీసుల తీరును తప్పుబట్టింది. వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

ఆశ్రమానికి 'శాస్త్రి సేవా నికేతన్' చేయూత

యూసుఫ్ గూడ, డిసెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): విరాళాల ద్వారా సేకరించిన 14 లక్షల రూపాయలను నాగోల్‌లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి లాల్ బహదూర్ శాస్త్రి సేవా నికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.నరసింహ, అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి ఇక్బాల్ అహ్మద్‌లు బుధవారం అందజేశారు. కృష్ణనగర్‌లోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సేవని కేతన్ సభ్యులు లక్ష్మీనారాయణ, బలరాం, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

శివారు విలీన మునిసిపల్ డివిజన్లు 58

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలో ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్‌లు ..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1 బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్	22
2 బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3 పీర్జాదిగూడ	మేడిపల్లి, పీర్జాదిగూడ	26
4 బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5 జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6 నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట	33
7 మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెల గూడ, ప్రశాంతిహిల్స్	46
మునిసిపాలిటీలు (20)	మొత్తం డివిజన్లు (39)	
1 జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహాడి షరీఫ్	28
2 శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3 తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4 ఆదిభట్ల	ఆదిభట్ల, కొంగర కలాన్	15
5 తుర్కయంజాల్	తొర్రూరు, తుర్కయంజాల్	24
6 పెద్ద అంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట,కుంట్లూరు	24
7 దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8 నాగారం	నాగారం, చక్రిపురం	20
9 తూంకుంట	తూంకుంట	14
10 మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11 ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12 గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13 దుండిగల్	దుండిగల్, బౌరంపేట, బహదూర్‌పల్లి	27
14 కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15 అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16 తెల్లాపూర్	తెల్లాపూర్,ముత్తంగి	09
17 ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18 నార్సింగ్	నార్సింగ్, కోకాపేట, గండిపేట	18
19 మణికొండ	మణికొండ, నెక్నాంపూర్	20
20 పోచారం	పోచారం	18



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

కంటోన్మెంట్ వాణికి స్పందన

సికింద్రాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించిన 'కంటోన్మెంట్ వాణి' కార్యక్రమానికి స్పందన కానవచ్చింది. కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు సమర్పించారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని స్థానిక కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేశ్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రసూల్‌పురా గన్‌బజార్ కమ్యూనిటీ హాలులో బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కంటోన్మెంట్ వాణి నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో వార్డులోని రసూల్‌పురా బస్తీలతోపాటు ఇతర వార్డులకు చెందిన ప్రజలు కూడా పెద్దసంఖ్యలో వచ్చి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, తాగునీరు, మురుగునీరు, విద్యుత్, పారిశుధ్య నిర్వహణ, రేషన్‌కార్డులు తదితర సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రక్షణశాఖ ఆధీనంలోని కంటోన్మెంట్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసి, ప్రజా సమస్యలు పరిష్కరించాల్సి వస్తోందన్నారు. కంటోన్మెంట్ వాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీఈఓ అర్వింద్‌కుమార్ ద్వివేది, బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ, కంటోన్మెంట్ ఇంజినీర్ ఉమాశంకర్, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వాలతో జీవించాలి

తిరుమలగిరి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తిరుమలగిరి లాల్‌బజార్‌లోని గారిసన్ వెస్లీ చర్చ్‌లో క్రిస్మస్ సెలబ్రెషన్స్ నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఏసుక్రీస్తు బోధనలు, క్రీస్తు మార్గాన్ని అనుసరించి ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో జీవించాలని చెప్పారు. పాస్టర్లకు అభినందనలు తెలిపి, ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, పాస్టర్లు అరుణ్, జూలియస్, జీవరత్నం, మనోహర్, యోనా, సతీష్, దివాకరన్, మహేష్, సుధీర్, జెరోమ్, ఆనంద్ కుమార్, దినకరన్, సోలోమన్, రాజేశ్వర్ సోలోమన్, శాంసన్ సూర్యకాంత్ తదితరులు ఉన్నారు.



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద

అభివృద్ధి పనులు చేపడతాం

బోయినపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద అన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 1వ వార్డులోని పలు కాలనీల్లో రూ.9 లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు జైపాల్ రాకేష్, నాయకులు రాయల్ల కుమార్, దత్తాత్రేయ నమ్మాజీ, అంజన్ కుమార్ యాదవ్, అనిత, సుభాష్ రెడ్డి, రామ్మూర్తి బట్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, మురళి మోహన్, సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ కుల సంఘాల నాయకులతో జస్టిస్ ఈశ్వరయ్య

జస్టిస్‌ను కలిసిన కుల సంఘాల నాయకులు

రాంగోపాల్‌పేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని బహుజన బిడ్డలను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో బత్తిని నర్సింహగౌడ్, మిట్టపల్లి విజయ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులు హైకోర్టు జడ్జి జస్టిస్ ఈశ్వరయ్యను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్‌ల ఎన్నికలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటును సద్వినియోగం చేసుకొని బహుజనులందరూ రాజ్యాధికార దిశగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, ఉపేందర్ గౌడ్, రవిందర్ గౌడ్, ఏడుకొండలు గౌడ్, కొండల్ ముదిరాజ్, పిట్టల భాస్కర్ నేత, రమేష్ గౌడ్, గోపి, రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ డీసీపీ నరసయ్య చేతికి గాయం

బౌద్ధనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి బందోబస్తుకు వెళ్లిన ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య చేతికి గాయమైంది. సీఎం తిరిగి వెళ్లే క్రమంలో విద్యార్థులు నిరసన తెలపటంతో వారిని అదుపు చేసే క్రమంలో వేలుకు ఇనుపచువ్వ గుచ్చుకోవటంతో రక్తం కారింది. వేలుకు కట్టుకుని వారాసిగూడలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. అనంతరం ప్రథమ చికిత్స చేయించుకున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి తదితరులు చేతిగాయంపై అడిషనల్ డీసీపీ నరసయ్యను అడిగి తెలుసుకున్నారు.

ఆర్టీసీ నూతన సర్వీస్ ప్రారంభం



సరిత, హకీంపేట్ డిపో మేనేజర్

తిరుమలగిరి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు 25ఏజేకే రూట్‌లో నూతన సర్వీసులను బుధవారం హకీంపేట్ డిపో మేనేజర్ సరితా దేవి ప్రారంభించారు. బుధవారం హకీంపేట్ డిపో పరిధిలోని 25 నెంబర్ రూట్‌లో సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు అల్వాల్, ఓల్డ్ అల్వాల్, సూర్యనగర్, జొన్నబండ, ఐస్ ఫ్యాక్టరీ మీదుగా కొంపల్లి వరకు నూతన సర్వీసులను ప్రారంభించారు. ప్రయాణికులు ఈ రూటును సద్వినియోగం చేసుకోవాలని హకీంపేట్ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.



లహరి పారాయణం

బొల్లారం డౌటన్‌బజార్‌లోని హనుమాన్ దేవాలయంలో బుధవారం లహరి పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ మహేందర్‌రెడ్డి, బాబు సుందరం పాల్గొన్నారు. - తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి

ఇంకా ఎన్నాళ్లు.. ఎన్నేళ్లు?

అందుబాటులోకి రాని దంగల్ (కుస్తీ) కాంప్లెక్స్
పూర్తి చేయాలని క్రీడాకారుల డిమాండ్



పూర్తి కాని దంగల్ (కుస్తీ) స్పోర్ట్స్ కాంప్లెక్స్

మారేడుపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కుస్తీ క్రీడను యువతకు అందుబాటులోకి తీసుకురావడానికి గత ప్రభుత్వం 2019లో మోండా డివిజన్ పరిధిలోని మారేడుపల్లి నెహ్రూనగర్ పార్క్ ఆవరణలో దంగల్(కుస్తీ) స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా పనులు కొనసాగించారు. ప్రస్తుతం 80 శాతం మేర స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేశారు. కానీ మిగతా పనులు నిలిచిపోయాయి. జీ ప్లస్ టుగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో దంగల్ మైదాన్ ఏర్పాటు చేయడానికి గుజరాత్ లేదా రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా మట్టిని తీసుకురావల్సి ఉంది. కాగా లక్షలాది రూపాయలు వెచ్చించి స్పోర్ట్స్ దంగల్ భవన పనులు చేపట్టినప్పటికీ పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని యువత, క్రీడాకారుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అధికారులు శ్రద్ధ తీసుకుని దంగల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేసి కుస్తీ క్రీడలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

పూర్తి చేయిస్తాం

నెహ్రూనగర్‌పార్క్ ఆవరణలో దాదాపు వెయ్యి గజాల విస్తీర్ణంలో దంగల్ కుస్తీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు పూర్తి కావడానికి చర్యలు చేపడుతున్నాం. డ్రైనేజీ, విద్యుత్, మైదానం ఏర్పాటుకు కావల్సిన మట్టి తదితర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తాం.

- జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్

మినీ క్రీడా మైదానం

నెహ్రూనగర్ పార్కు ప్రాంగణంలో పూర్తికాని దంగల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పక్కనే మినీ క్రీడా మైదానం ఉంది. ఇక్కడ బాక్సింగ్, కరాటే, వాలీబాల్, త్రో బాల్, క్రికెట్‌లలో మారేడుపల్లి చుట్టూ పరిసర ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతుంటారు. వీటికి తోడు పక్కనే ఏర్పాటు చేస్తున్న దంగల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. క్రీడలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. సింహాద్రి యాదవ్ తదితరులు

13న విజన్ ఇండియా సమ్మిట్

తార్నాక, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో 13న హైదరాబాద్‌లోని తాజ్ క్రిష్ణాలో విజన్ ఇండియా సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు ప్రొ.సింహాద్రి యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజన్ ఇండియా సమ్మిట్‌కు ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరవుతారని తెలిపారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ దేశంలో తీవ్ర అసమానతలను పెంచుతున్నదని, రైతులు తీవ్ర నిరాదరణకు గురవుతున్నారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులు ఉపాధి లేక, సేవారంగం ప్రైవేట్‌పరం కావడంతో పేదలు, మధ్య తరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి, మొక్కను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్ రెడ్డి దంపతులు

తార్నాక డివిజన్ అభివృద్ధికి రూ. 25 కోట్లు కేటాయించండి

తార్నాక, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : తార్నాక డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.25 కోట్లు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డిని కోరామని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలు కీలక సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతిపత్రాన్ని అందించామని తెలిపారు. అదేవిధంగా మాణికేశ్వర్‌నగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ప్రతిపాదనను మంజూరు చేయాలని, ఓయూ పరిధిలో నివసిస్తున్న తొమ్మిది బస్తీల ప్రజలకు అక్కడే 20 ఎకరాల్లో శాశ్వత పునరావాసం కల్పించి, మిగతా 70 ఎకరాలు వర్సిటీ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చని సీఎంకు వివరించడం జరిగిందని తెలిపారు.

కేశవరెడ్డికి పదవి ఇస్తే రోడ్డుపై బైఠాయిస్తాం

సికింద్రాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పదవిని ఆశిస్తూ, గుపచిప్‌గా బీజేపీ కండువా కప్పుకున్న కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డికి ఆ పదవి ఇస్తే నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయిస్తామని ఆ పార్టీ నాయకుడు బి.ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయాలని సాద కేశవరెడ్డి భావించారని, అయితే బీజేపీలో ఉంటే ముస్లిం మైనారిటీలతో సమస్య వస్తుందని కమలం పార్టీకి రాజీనామా చేశారని పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మద పదవీ కాలం వచ్చే ఫిబ్రవరితో ముగియనున్నదని, ఆ పదవిని ఆశిస్తున్న కేశవరెడ్డి ప్రస్తుతం కమలం పార్టీ కండువాతో దర్శనమిస్తున్నారని అన్నారు. తమ పార్టీకి చెందిన ఏ నేత సమక్షంలో కూడా బీజేపీ కండువా కప్పుకున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. నామినేటెడ్ పదవి స్వార్థంతో మళ్లీ పార్టీలోకి వస్తున్న కేశవరెడ్డికి పదవి ఇవ్వకూడదని, అలా ఇస్తే నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలందరం రోడ్డుపై బైఠాయిస్తామని శ్రీనివాస్ వెల్లడించారు. ఏళ్ల తరబడి పార్టీలో ఉన్న అర్హులైన నాయకులకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న బీ.ఎన్.శ్రీనివాస్

కోర్టు ధిక్కరణ కేసులో జీహెచ్ఎంసీ కమిషనర్లకు నోటీసులు

హైదరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఓ కోర్టు ధిక్కరణ కేసులో వివరణ ఇవ్వాలని పేర్కొంటూ జీహెచ్ఎంసీ ప్రస్తుత, గత కమిషనర్లు ఆర్వీ కర్ణన్, కె.ఇళంబర్తిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట్‌కు చెందిన వడ్డం శ్యాం అనే వ్యక్తి చేసుకున్న ఆర్టీఐ దరఖాస్తును పరిష్కరించాలని, నాలుగు వారాల్లో ప్రక్రియ పూర్తిచేయాలని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. అయినా కమిషనర్లు దానిపై స్పందించకపోవడంతో పిటిషనర్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసును దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. తమ ఆదేశాలు పాటించనందుకు ఎందుకు శిక్షించరాదో వివరణ ఇవ్వాలని ప్రస్తుత, గత జీహెచ్ఎంసీ కమిషనర్లకు నోటీసులు జారీచేసింది. జనవరి 9 లోపు కౌంటర్ దాఖలు చేయాలని, విఫలమైతే అదేరోజు తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

శ్మశానవాటికలో సదుపాయాల కల్పనకు కృషి

మారేడుపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మారేడుపల్లి హిందూ శ్మశాన వాటికలో సకల వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారేడుపల్లి హిందూ శ్మశానవాటికలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్మశానవాటికలో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్, హిందూ శ్మశాన వాటిక కమిటీ సభ్యులు, పనస సంతోష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు జిత్తు, నాయకులు రామకృష్ణ, సత్యనారాయణ, సురేష్, వీరయ్య, గణేష్, రాహుల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు

మెట్టుగూడలో పండుగ సాయన్న వర్ధంతి

చిలకలగూడ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మెట్టుగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం వీరుడు పండుగ సాయన్న వర్ధంతిని నిర్వహించారు. సీతాఫల్‌మండీ డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, మహాసభ సికింద్రాబాద్ చైర్‌పర్సన్ పి.సంజీవముదిరాజ్, యాదగిరి, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణిలు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు, శ్రీనివాస్, కనకట్ల హరి, గణేశ్, దీపికా, సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న వనపర్తి పెద్దతాండ-డి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి జయమ్మ

కంటోన్మెంట్‌లో పంచాయతీ ఎన్నికల ప్రచారం

బోయినపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థులు కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న గ్రామ ప్రజల కోసం వస్తున్నారు. దీంతో కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అయితే కంటోన్మెంట్‌లో ఏ ఎన్నికలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. బతుకుదెరువు కోసం వచ్చి కంటోన్మెంట్ ప్రాంతంలో వివిధ ప్రాంతాల గ్రామస్తులు జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారిని ఆకట్టుకునేందుకు గ్రామ పంచాయతీల అభ్యర్థులు కంటోన్మెంట్ పరిధిలో నివసిస్తున్న తమ ఓటర్లను కలుస్తూ తమకే ఓటు వేయాలంటూ బుధవారం వనపర్తి పెద్దతాండ-డి పంచాయతీ కాంగ్రెస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి జయమ్మ వేడుకుంటున్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు కరణ్ సింగ్ శ్రీకాంత్‌లు వారికి మద్దతు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

58 డివిజన్‌లుగా..

శివారు విలీన మునిసిపాలిటీలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలో ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్‌లు ..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1 బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్	22
2 బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3 పీర్జాదిగూడ	మేడిపల్లి, పీర్జాదిగూడ	26
4 బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5 జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6 నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట	33
7 మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్	46
మునిసిపాలిటీలు(20), మొత్తం డివిజన్లు(39)		
1 జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహడీషరీఫ్	28
2 శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3 తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4 ఆదిబట్ల	ఆదిబట్ల, కొంగర కలాన్	15
5 తుర్కయాంజాల్	తొర్రూరు, తుర్కయాంజాల్	24
6 పెద్ద అంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట, కుంట్లూరు	24
7 దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8 నాగారం	నాగారం, చక్రీపురం	20
9 తూంకుంట	తూంకుంట	14
10 మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11 ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12 గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13 దుండిగల్	దుండిగల్, బౌరంపేట, బహదూర్‌పల్లి	27
14 కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15 అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16 తెల్లాపూర్	తెల్లాపూర్, ముత్తంగి	09
17 ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18 నార్సింగి	నార్సింగి, కోకాపేట, గండిపేట	18
19 మణికొండ	మణికొండ, నెక్నంపూర్	20
20 పోచారం	పోచారం	18

ఆర్పీఎఫ్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు ఎన్‌వీఎల్ శేఖర్‌ను సత్కరిస్తున్న ఆర్‌పీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బౌద్ధనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ(జెడ్ఆర్‌యుసీసీ) సభ్యుడు ఎన్‌వీఎల్ శేఖర్ అన్నారు. ఆర్‌పీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో చిలకలగూడ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలకు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత సంవత్సరం సాధించిన విజయాలను సంఘం జనరల్ సెక్రటరీ జీవీఎస్ రాయుడు వివరించారు. 8వ వేతన సంఘ సిఫార్సులపై జోనల్ సెక్రటరీ నారాయణ అవగాహన కల్పించారు. ఎనభై సంవత్సరాలు నిండిన పెన్షనర్లను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్‌రెడ్డి, జీవీఎస్ రాయుడు, ప్రతినిధులు విద్యాసాగర్, సాంబశివరావు, కృష్ణమాచార్యులు, మాల కొండయ్య, తెలంగాణ పిఫరీష్ డైరెక్టర్ దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాలు, విజయవాడ, గుంతకల్, తిరుపతి సబ్‌డివిజన్లకు చెందిన సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రాయితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



రాజ్‌గోపాల్

బౌద్ధనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నిద్రిస్తున్న వ్యక్తిపై రాయితో దాడి చేసిన మరో వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై మల్లికార్జున్ తెలిపిన వివరాల ప్రకారం వారాసిగూడ ఎల్ఎన్‌నగర్‌లో శ్యామ్ అలియాస్ భీమ్‌నాథ్ క్యాటరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. అతడి వద్ద ఉపేంద్ర(చెఫ్), శ్రీను డ్రైవర్, సుమన్(హెల్పర్) పని చేస్తున్నారు. అప్పుడప్పుడు రాజ్‌గోపాల్ అలియాస్ రాజుయాదవ్(58) ఈ క్యాటరింగ్‌లో పనిచేస్తుంటాడు. వీరు 8వ తేదీ రాత్రి క్యాటరింగ్ సెంటర్‌లో మద్యం సేవించారు. అనంతరం రామ్‌నగర్‌లో ఓమండిలో బిర్యానీ తినటానికి వెళ్లారు. బిర్యానీ తినే సమయంలో సుమన్, రాజ్‌గోపాల్ మధ్య తగాదా చోటుచేసుకుంది. స్నేహితులు సర్ది చెప్పటంతో సుమన్, రాజ్‌గోపాల్‌లు క్యాటరింగ్ సెంటర్‌కు వచ్చి పడుకుంటారు. 9న ఉదయం పడుకున్న సుమన్‌పై రాజ్‌గోపాల్ పెద్దబండరాయితో దాడి చేశాడు. దీంతో సుమన్ తల నుంచి రక్తం కారి, గాయపడటంతో రాజ్‌గోపాల్ అక్కడ నుంచి పరారయ్యాడు. గాయపడిన సుమన్‌ను యాజమాని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు రాజ్‌గోపాల్‌పై హత్యాయత్నం కేసు నమోదుచేసి బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రైతు అదృశ్యం



ఎం.అంజయ్య

బౌద్ధనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రైతు అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మదికొండ గ్రామానికి చెందిన ఎం.అంజయ్య(62) అనారోగ్యంతో 6న గాంధీ ఆస్పత్రిలో చేరాడు. అతడు 8వ తేదీన ఆస్పత్రి నుంచి అదృశ్యమయ్యాడు. అతడి కోసం కుటుంబసభ్యులు పలు చోట్ల గాలించినా ఫలితం లేదు. దీంతో తన తండ్రి కనిపించటం లేదని మంగళవారం రాత్రి కుమారుడు ఎం.రాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.